విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

అంగన్‌వాడీ పోరాటాలకు ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర కామవరపుకోట: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిర్వహించే పోరాటాలకు, కార్యాచర ణకు ఏఐటీయూసీ మద్దతు ఉంటుందని ఏఐటీయూసీ చింతల పూడి ఏరియా గౌరవ అధ్యక్షులు టీవీఎస్ రాజు ఆదివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు జరుగుతున్న ఆందోళనలో పాల్గొని మద్దతు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ గత 20 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం సమ్మె చేస్తున్నప్పటికీ సీఎం స్పందించకుండా నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా ఆకలి బాధలతో ఆందోళనలో పాల్గొంటున్న మహిళలైన అంగన్వాడి వర్కర్ల కన్నీటి ప్రవాహనికి జగన్ ప్రభుత్వం కొట్టుకుపోతుందన్నారు. సీఎం సలహాదారుల పేరుతో లక్షలాది రూపాయలు గౌరవ వేతనం ఇస్తూ క్యాబినెట్ హోదా కల్పించి సలహా దారులకు సకల సౌకర్యాలు కల్పించి కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న జగన్ రెడ్డికి ఆడపడుచులైన అంగన్వాడి వర్కర్ల ఆవేదన ఆందోళన వినిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా ఉన్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ వారి ద్వారా సేవలు అందుకుంటున్న లక్షలాది మంది పిల్లల తల్లిదండ్రుల సంఘీభావం అంగన్వాడీ వర్కర్స్ ఉందని వారందరూ కలిసి రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని తరిమికొట్టటం ఖాయమన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిర్వహించే ఎలాంటి కార్యా చరణకైనా ఏఐటీయూసీ సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్ కే సుభాషిణీ, పుష్పరాజ్యం, సరళాదేవి, శాంతి, మరియరాణి , ప్రియాంక గౌరీ, భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - లింగపాలెం : నూతన సంవత్సర వేడుకలను శ్రీ సాయి, ప్రతిభ కాలేజీలలోనూ, శ్రీవిద్య, అనన్య, హోలీట్రినిటీ, అక్షర నందన పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని కాలేజీల, పాఠశాలల కరస్పాండెంట్లు సాంబశివరావు, సుజాత కుమారి, రత్నాకర్‌రావు, రాంబాబు, రాజు కోరారు. విద్యార్థులు పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని క్రైస్తవ దేవాలయాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రభువు ప్రజలందరికీ మంచి చేయాలని ప్రార్థన చేశారు.

మహిళల ఆర్థిక ప్రగతికి తపన ఫౌండేషన్ కృషి

విశాలాంధ్ర-టీ నరసాపురం: మహిళల ఆర్థిక ప్రగతికి తపన ఫౌండేషన్ కృషి చేస్తుంది అని ఆ సంస్థ ట్రస్టు గారపాటి రేణుక అన్నారు. తిరుమల దేవిపేట,శ్రీ రామ వరం గ్రామాల్లో తపన ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 80 మంది మహిళలకు సర్టిఫికెట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రంలో తర్ఫీదు పొందిన మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలనే ఉద్దేశంతో తపన ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 20కి పైగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో తపన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తరించాలని భావిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు, అజయ్, శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం
పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు గా గంజి రాజు, ప్రధాన కార్య దర్శిగా వై.వి.ఆనంద్, కోశాధి కారిగా నామన వెంకటేశ్వరరావు మరో 15 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలు పాలకోడేరు సాయిబాబా గుడి ఆవరణలో ఆదివారం ముగిసాయి. కలిశెట్టి వెంకట్రావు, గంజి రాజు, ఎం.లక్ష్మీపతి అధ్యక్షవర్గంగా జరిగిన మహా సభల్లో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా తిరుమాని కామేశ్వరరావు, మల్లుల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులుగా కర్రి సూరిబాబు, ఎం.లక్ష్మీపతి, కార్యవర్గ సభ్యులుగా సనపల శ్రీనివాసరావు, వంక రామకృష్ణ, కర్రి సోమేశ్వరరావు, వంక అప్పారావు, కె.నాగరాజు, బద్దా రమేష్, పాలా శ్రీనివాసరావు, కోన గొల్లయ్య, నాగిడి తులసీరావు, నారాయణరావు, ఉల్లంకల జయకృష్ణలు ఎన్నిక అయ్యారు.

9న సంక్రాంతి సంబరాలు



విశాలాంధ్ర -భీమవరం: ఈ నెల 9వ తేదీన మెంటేవారితోటలో సంక్రాంతి సంబరాలు, ప్రాచీన కళా ప్రదర్శనలు, రంగవల్లులు పోటీలు, విద్యార్థుల ప్రదర్శనలు, సంక్రాంతి పాటల పోటీలిజ్ కోలాటలు నిర్వహిస్తున్నామని శ్రీవిజ్ఞాన వేదిక, వండర్ కిడ్స్ మెంటేవారితోట యూత్ సభ్యుల కమిటీ తెలిపింది. ఆదివారం జరిగిన సంబరాల సమీక్ష సమావేశంలో వండర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ అల్లు రామకృష్ణ, వనజాక్షి, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు స్కూల్ అవరణలో సంక్రాంతి సంబరాల్లో గంగిరేడ్లు, కోలాటం, పిట్టల దొర తదితర ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. భీమవరం స్థాయిలో మహిళలకు రంగవల్లులు పోటీలు నిర్వహిస్తామని, గెలుపొందిన వారికి రూ.3000, రూ.2000 బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఎ.పి.ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, కె.గోపివర్మ తదితరులు పాల్గొన్నారు.

TADEPALLIGUDEM MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE
Roc.No.2422/E1/2023-24 Dated : 01-01-2024

Sl No.	Name of the Work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1.	Civil, Water Supply & Electrical works- 44 Nos	General Funds	360.01	01-01-2024	16-01-2024

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site https://tender.apeprocurement.gov.in.

Commissioner
Tadepalligudem Municipality

మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం చేయాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు తొర్లపాటి బాబు

విశాలాంధ్ర - చింతలపూడి : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మున్సిపల్ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల మూడో తేదీ నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు తొర్లపాటి బాబు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నుంచి బోసు బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మూడో తేదీ నుంచి జరిగే సమ్మెకు పట్టణ ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏఐటీయూసీ, వైఎస్ఆర్టీయు, టీఎన్టీయుసి, ఇతర స్వతంత్ర సంఘాలు రాష్ట్ర జేఏసీగా ఏర్పడి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లేని పక్షంలో కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. మున్సిపల్ కార్మికులకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని తదితర డిమాండ్లతో పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి, సిడిఎంఏ లతో పలు దఫాలుగా చర్చలు జరిపితే డిసెంబరు 30వ తేదీ వరకు సమయం అడిగారని తరువాత మంత్రుల సమక్షంలో చర్చలు జరిగిన అవి ఫలించకపోవడంతో శని, ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి ఈనెల మూడో తేదీ నుంచి సమ్మెలోకి వెళ్లాలని రాష్ట్ర జేఏసీ నిర్ణయించిందన్నారు. చింతలపూడలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కార్మికులు ఈ నెల మూడో తేదీ నుంచి సమ్మె బాట పడుతున్నారని తెలిపారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కార్మికులు వెలగాడి అనురాధ, శ్రీరామ్ వెంకటయ్య, ఒడిత్య బాలు, బొత్స రాజేష్ ,మానుకొండ సర్వేశ్వరరావు, శ్రీరామ్ కోటయ్య, శ్రీరాం వెంకటమ్మ, వెలగాడి రాము, వెలగాడి కళ్యాణ్, రమాదేవి, మరీదాసు, దేవ సహాయం, తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఎన్నికల హామీలు నెరవేర్చాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు విగ్నేష్,శ్రీనివాస్

విశాలాంధ్ర-ఏలూరు: ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్ నాటి ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే విగ్నేష్, భజంత్రీ శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఏలూరు నగరపాలక సంస్థ ముఖ్య కార్యకర్తల సమావేశం వెలగాడ దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న విగ్నేష్, భజంత్రీ శ్రీనివాసరావు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా ఈ నెల 3 నుండి ఏఐటీయూసీ నాయకత్వంలో మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ సమ్మె చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక శాఖ ఉన్నత అధికారులు చర్చల పేరుతో కాలయాపన చేస్తూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుకు రావడంలేదని ఆరోపించారు. ఈ నెల 3 నుండి సమ్మెలో కి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఔట్సోర్సింగ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం నెలకు రూ.26 వేలు కనీస వేతనం తక్షణం చెల్లించాలని, పురపాలక సంఘాలలో నగరపాలక సంస్థలలో నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కార్మికుల సమస్యలతో పాటు పర్మినెంట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.3నుండి జరగనున్న మున్సిపల్ కార్మికుల సమ్మెలో కార్మికులు ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.సమ్మె గురించి ప్రజలకు తెలియజేయడం కోసం ఈ నెల2 మంగళవారం సాయంత్రం నాలుగున్నర గంటలకు ఏలూరులో ఉద్యోగులు కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.3 నుంచి సమ్మె లోకి వెళుతున్న మున్సిపల్ కార్మికులకు ఏలూరు జిల్లా ఎఐటియుసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏలూరు ఏరియా ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు తెలిపారు. కార్మికుల సమ్మెకు సిపిఐ సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తుందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎలగడ శివకుమార్, కే నాగేంద్ర, పుచ్చ శంకర్, దొడ్డిగర్ల నాగబాబు, బంగారు దుర్గాప్రసాద్, మాడుగుల జగదీష్, అంతరాజు, లీల కుమార్, వంశీ, తంగెళ్ల ఉమా, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో కష్టపడే వారికి గుర్తింపు

– రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగే హక్కు వైసీపీకి మాత్రమే ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. వైసిపి భీమవరం మండల యూత్ అధ్యక్షుడిగా నియమి తులైన జవ్వాది గణేష్ ఆదివారం వందలాది మంది పార్టీ శ్రేణులతో వచ్చి స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా గణేష్ ను అభినందించిన ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని కూడా పార్టీ కచ్చితంగా గుర్తుంచుకుంటుందని ఆయన పేర్కొన్నారు. మేనిఫెస్టోలోని హామీలు అన్నింటిని కూడా అమలు చేయడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాల ను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కి మాత్రమే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, నాయకులు చెలంకూరి హనుమాన్ చెలంకూరి సత్తిబాబు, ఒడుగు ముత్యాలరాజు ఉన్నారు.

ఏలూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడి 'పుల్లూరు'



విశాలాంధ్ర-నూజివీడు : ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఏలూరు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా పుల్లూరు సోమశేఖర్, రాయంకుల లక్ష్మణరావులు ఎన్నికయ్యారు. ముసునూరు మండలం చెక్కపల్లిలో జరిగిన ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మొదటి జిల్లా మహాసభలో సోమశేఖర్,లక్ష్మణరావుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.వీరితో పాటు ఉపాధ్యక్షులుగా వేలేరుపాడు సర్పంచ్ పిట్టా ప్రసాద్,సన్నెపల్లి సాయిబాబు, కార్యదర్శులుగా కుంటముక్కల సతీష్, మైసాక్షి వెంకటా చారి, కోశాధికారిగా దొంతు కృష్ణలతో పాటు కార్యవర్గ సభ్యులుగా జిల్లేళ్ళ కృష్ణ, గన్నమనేని కాశీవిశ్వనాధం,గన్నె వెంకట్రావు, మడుపల్లి నాగేంద్రరావు, నాగేశ్వరరావు, రాజారావు,చాకిరి సోమరాజులు ఎన్నికయ్యారు.

మానవతా హృదయంతో స్పందించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మంచి మనిషి, మానవతా వాది, సామాజిక స్పృహవున్న అధికారిగా మరోమారు నిరూపించుకున్నారు.జగనన్నకు చెబుదాం..స్పందన కార్యక్రమంలో పెదవేగి మండలం టి. గోకవరంకు చెందిన మాంద్రు చక్రవర్తి అర్జీనిస్తూ తన కుమారు డు మాంద్రు లెమన్ స్టోన్ (4 సం.)పుట్టుకతో సెరెబ్రల్ పాల్సీతో బాధపడుతున్నాడని తన కుమారుడికి వైద్య సహాయం అందించాలని కోరారు. బాధిత బాలుడిని చూసి చలించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ బాలుడికి అవసరమైన వైద్య సహాయం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంతేకాకుండా బాలుడికి ఊతంగా నిలిచే రూ. 30 వేల రూపాయలు విలువైన సిపి వాకర్, డిబి స్ప్లింట్, యూనివర్సల్ స్ప్లింట్‌తో కూడిన ఉపకరణాలను బెంగుళూరు నుంచి సొంతనిధులతో రప్పించారు. వాటిని శనివారం రాత్రి ఏలూరు కలెక్టరేట్ లో బాలుని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా మాంద్రు లెమన్ స్టోన్ తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, పెదవేగి తహశీల్దారు ఎన్. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే వాసుబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర ఉంగుటూరు : వేలాది మంది అభిమానులు మధ్య ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా వాసుబాబుకు శుభాకాంక్షలు ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. సందర్భంగా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఎమ్మెల్యే వాసుబాబుకు శాలువాకప్పి, పూలగుత్తి ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వాసుబాబు స్వగ్రామం భువనపల్లిలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు, ఉద్యోగులు తాకిడితో సందడి వాతావరణం ఏర్పడింది. దెందులూరు ఎమ్మెల్యే కొఠారి అబ్బాయి చౌదరి, జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ యం.యల్.ఏ వాసుబాబుకు శుభాకాంక్షలు తెలిపినవారులో ఉన్నారు. అతిథి మర్యాదలతో సత్కరించి విందు భోజనం ఏర్పాటు చేసారు. ఊహించని స్థాయిలో వేలాది మంది అభిమానులు తరలి రావడంతో గణపవరం, భువనపల్లి జంక్షన్ ట్రాఫిక్ జాంతో కిక్కిరిసిపోయింది.

కోడి పందెలు,జూదం నిషేధం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలందరూ ఏపీ హైకోర్టు ఆదేశముల ప్రకారము కోడి పందెలు, జూదం, గుండాట అడుటపై నిషేధ అజ్ఞలు ఉన్నందున ఆదేశాలు ఉల్లంఘించిన వారికి చర్యలు తీసుకోబడునని ఇంఛార్జి ఆర్డీవో గీతాంజలి తెలిపారు.రైతులు,ప్రజలు కష్టపడి సంపాదించిన సంపాదనను వృధా చేయకుండా సంక్రాంతి పండుగను బంధువులు,కుటుంబ సభ్యులతో జరుపుకోవలసినదిగా ఆర్డీవో విజ్ఞప్తి చేశారు. కావున సదరు విషయంలో ఉత్తర్వులు ఉల్లంఘించిన వారిపై తీవ్రమైన క్రిమినల్ చర్యలు తీసుకోబడునని పత్రికా ముఖముగా గతంలో కూడా తెలియచేయడమైనదన్నారు. సదరు విషయములో ప్రజలందరు అప్రమత్తమై, వారి దృష్టికి సాంఘిక వ్యతిరేక కార్యాలకు పాల్పడు వ్యక్తులు, ప్రదేశముల గురించి సమాచారము తెలిసిన వెంటనే వాడు సంబంధిత తహసిల్దార్ , స్టేషన్ హౌస్ ఆఫీసర్ ,గ్రామ రెవెన్యూ అధికారి , పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని ఆర్డీవో కోరారు. అటువంటి సమాచారం తెలియజేసినవారి వివరాలు రహస్యంగా ఉంచుతామని తెలిపారు.

రాబోయే ఎన్నికల్లో టీడీపీదే విజయం

– టీడీపీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి చంటి

విశాలాంధ్ర-ఏలూరు: నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ శాంతులు కలిగి ఉండాలని టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక మూడో డివిజన్ నుంచి టిడిపి ఎస్ సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాల బాలాజీ ఆధ్వర్యంలో మూడో డివిజన్ నుంచి టిడిపి సీనియర్ నాయకులు ఎస్సీ, బీసీ, మైనార్టీస్ నాయకులతో ఏలూరు బడేటిరాధాకృష్ణయ్య (చంటి) ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ కొత్త సంవత్సరం ఏలూరు ప్రజలకి సుఖశాంతులు కలగాలని రాబోయే రోజులలో టిడిపి ప్రభుత్వమే వస్తుందని, జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగు తుందన్నారు. టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు సేనాపతి వెంకటరమణ, దాలి త్రిమూర్తులు, రూపేష్,ఏసు, గుంటూరు ప్రకాష్ యూత్, వి రత్తయ్య,క్రిస్టియన్ సెల్ 3వ డివిజన్ నాయకులు వీర బత్తుల రాజేష్, శ్యామ్, మైనారిటీస్ నాయకులు ఎస్.కె దావీద్ పాల్గొన్నారు.

కొత్త జిల్లాకు 9,326 నూతన పింఛన్లు మంజూరు

కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర ఏలూరు: సామాజిక భద్రత కింద అందచేస్తున్న "వైఎస్ఆర్ పింఛను" కానుక 2024 జనవరి నుంచి మరో రూ. 250 లు పెంచడం ద్వారా రూ.3 వేలను పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదివారం తెలిపారు. జిల్లాలో ఫింఛన్ల పంపిణీ కార్యక్రమము ప్రజాప్రతినిధుల సమక్షములో ఈనెల 2వతేది నుండి 8 వ తేదీ వరకు ఆయా మండలాలు, , మున్సిపాల్టీల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు.వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద ఏలూరు జిల్లాలో 2,33,726 మందికి వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, చర్మకార్మికులు, ఒంటరి మహిళలకు జనవరి నుంచి రూ. 2,750 నుంచి రూ. 3 వేలకు ప్రభుత్వం పెంపుదల చేసిందన్నారు. జిల్లాలో 2,33,726 మంది పెన్షన్లకు గాను పెంచిన మొత్తం కింద ప్రతినెలా అధనంగా రూ. 5.84 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా వీటితోపాటు జిల్లాలో మిగిలిన ఇతర రకాల పెన్షన్ల తో కలిసి మొత్తం 2 లక్షల 87 వేల 845 మందికి రూ. 85.94 కోట్లు జనవరి 2వ తేదీ నుంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో జనవరి నెల నుంచి కొత్తగా మంజూరు చేసిన 9వేల 326 పెన్షన్లు ఉన్నాయన్నారు. ఇతర పెన్షన్ల కింద 44 వేల 793 మంది లబ్దిపొందుతున్నారన్నారు. వై ఎస్ ఆర్ పెన్షన్ కానుక పెంపుదల కార్యక్రమము ఈనెల 2వ తేదీ నుండి 8 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందనీ. కావున అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మునిసిపల్ కమిషనర్లు సచివాలయ సిబ్బంది/వాలంటీర్ల ద్వారా పింఛను పంపిణీకి తేదీని పింఛనుదారులకు వ్యక్తిగతముగా తెలియజేయలనీ డి ఆర్ డి ఎ పిడి ద్వారా తెలియజేయడమైనది.

ఏపీ మహిళా ఉద్యోగుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో
నూతన సంవత్సరం వేడుకలు

విశాలాంధ్ర ఏలూరు : ఆంధ్రప్రదేశ్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సోమవారం నగరంలో పలుచోట్ల నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సమితి జిల్లా కన్వీనర్ మన్నవ యామిని, కో కన్వీనర్ గొర్లి స్వాతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు స్థానిక జి వి మాల్ సెంటర్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సెంటర్ లలో షాపులు, మాల్స్ లో పనిచేసే మహిళా కార్మికులు, కార్యాలయాలలో పనిచేసే మహిళా ఉద్యోగులు, కేకులు కటింగ్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ వేడుకలలో మహిళా ఉద్యోగులు , మహిళా కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని యామిని స్వాతి కోరారు.

2న మత్స్యశాఖ కేంద్ర మంత్రి భీమవరం రాక

విశాలాంధ్ర - గణపవరం: జనవరి 2వ తేదీన కేంద్ర మత్స్య శాఖ మంత్రివర్యులు పురుషోత్తం రూపాల "సాగర పరిక్రమ" కార్య క్రమంలో భాగంగా భీమవరం వస్తున్నారని.దానిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఫిష్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు ఎ ఉదయకుమార్, ఎమ్ అర్ ఎస్ బాబు ఆదివారం గణపవరం మండలంలో ఉన్న ఆక్వా రైతులు, మత్స్య సహకార సంఘాల సభ్యులతో గణపవరం రైతు భరోసా కేంద్రంలో సమావేశం జరిగింది. ఆక్వా సాగులో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణాలు వివరాలను ప్రతినిధులు ఆక్వా రైతులకు తెలియజేయడం జరిగినది, ఆక్వా రైతులు తెలిపిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్తామని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో గణపవరం మత్స్య శాఖ అధికారి శివరామకృష్ణ, గ్రామ మత్స్య సహాయకులు బొంకు షర్మిల దేవి, భాస్కర్, నాగేంద్ర పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, పాత్రికేయులకు ఆదివారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ఏలూరు జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, విద్యా, పారిశ్రామిక పరంగా కూడా మంచి అభివృద్ధి సాధించాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. కరోనా మహమ్మారినీ దరి చేరకుండా మాస్కులు ధరించడం, శుభ్రతను పాటించడం వంటి అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి

విశాలాంధ్ర- ఏలూరు: నూతన సంవత్సరం సందర్భంగా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరంలో అందరికీ అంతా మంచి జరగాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులతో ఉండాలని కోరుతూ జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రస్థాయి సైన్సు ఎగ్జిబిషన్ లో ప్రధమ బహుమతి పొంది జాతీయ స్థాయి సైన్సు ఎగ్జిబిషన్ కు ఎంపిక చేయబడిన చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అభినందించారు.స్థానిక కలెక్టరేట్ లో సంబంధిత విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో ప్రధమ బహుమతి పొందడం ఆనందదాయకమన్నారు. ఉత్సాహంగా పనిచేయడం ద్వారా ఇటువంటి మరిన్ని విజయాలు సొంతంచేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్ సుందర్, జిల్లా సైన్సు అధికారి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

మార్కెట్ యార్డు కమిటీ మాజీ చైర్మన్ నంబూరి

విశాలాంధ్ర-మండవల్లి: చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ నంబూరి వెంకటరా మరాజు (తాడినాడ బాబు)అన్నారు. బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మండవల్లి మండలం అయ్యవారి రుద్రవరంలో తెదేపా మండల అధ్యక్షులు నారగాని నాగేశ్వరరావు(కొండా),క్లస్టర్ కూనపరెడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటరామరాజు బాబు షిరిడి భవిష్యత్తు గ్యారంటీ పత్రాలను మహిళలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెదేపా - జనసేన పార్టీ పర్యవేక్షణలో 2024 లో టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయగానే కుటుంబానికి వర్తించే సంక్షేమ పథకాలు " బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ " అమలు చేస్తామని తెలిపారు. జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చాబత్తిన విజయ్, నియోజకవర్గ టిడిపి యస్.సి సెల్ అధ్యక్షులు తేరా రమేష్ బాబు,నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ముళ్ళపూడి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,కైకలూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,గ్రామ టిడిపి అధ్యక్షులు కుంచె వాకలయ్య,నియోజకవర్గ బి.సి సెల్ ఉపాధ్యక్షులు మారగాని మురళీకృష్ణ,భైరవపట్నం గ్రామ టిడిపి అధ్యక్షులు గుమ్మడి స్వామిదాస్,అజాద్ తదితరులు పాల్గొన్నారు.

మానవతా సేవా సంస్థ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కలిదిండి: మానవతా సేవా సంస్థ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న మహిళకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం మండలంలోని మద్దవానిగూడెం గ్రామానికి చెందిన నేతల. సాంబయ్య భార్య వసంత అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిసి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు గోదావరి .సత్యనారాయణ రూ 5 వేలు సభ్యుల తో కలిసి ఆమెకు అందజేశారు. మూలలంక సర్పంచి మహాదేవ. విజయబాబు రూ ఒక వెయ్యి లు అందజేశారు. మానవతా సేవా సంస్థ సభ్యులు చెక్క జగన్, మారు బోయిన. రత్నరావు, పత్తి. శీను, పోసిన. కొండ, బుర్ల .ఆంజనేయులు పాల్గొన్నారు .

'అంగర'కు అంగన్‌వాడీలు వినతి

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు పట్టణంలో అంగన్వాడీల దీక్షలు ఆదివారంతో 20వ రోజుకు చేరుకు న్నాయి. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అంగన్వాడీల దీక్షలకు సంఘీభా వం తెలి యజేశారు. తమ డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ అంగర రామ్మోహన్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ అంగన్వాడీల అన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. జవ్వాది శ్రీను, యమ్. శ్రీదేవి, బి. నాగలక్ష్మి, పద్మావతి, ఝాన్సీ రాణి అభిరాణి, భవానిలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: కేతవరం గ్రామంలో జనవరి 2వ తేదీన జరిగే జగనన్న ఆరోగ్య సురక్షను ఫేస్ 2 మెడికల్ క్యాంప్ ను విజయవంతం చేయాలని కేతవరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ కె రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ 2 మెడికల్ క్యాంప్ టి నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు జె కల్పనా రాణి, ఆర్ ఫణీంద్ర బాబు ల ఆధ్వర్యంలో జనవరి 2న కేతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

ఎస్‌కేఎస్‌డి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఇంటింటా తులసివనం

విశాలాంధ్ర - తణుకు : స్థానిక ఎస్‌కేఎస్‌డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా తులసి వనం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తులసి విత్తనాలతో కూడిన కంపోస్ట్‌బుల్ సంచులను ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ కాపాడవచ్చని, జనపనార, చెరుకు పిప్పితో తయారుచేసిన ఈ సంచులతో తులసి విత్తనాలు పంచుతామని, ఈ సంచులు ప్లాస్టిక్ మాదిరిగా కాకుండా ఆరు నెలలలో భూమిలో కలిసిపోతాయని వాటి నుండి తులసి మొక్కలు మొలకెత్తుతాయని యాజమాన్యం తెలియజేశారు. ఈ కంపోస్ట్ బుల్ సంచుల ద్వారా పర్యావరణ పరిరక్షణ చేయవచ్చని ప్రజలందరూ వీటిని ఉపయోగించాలని కోరుతూ ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం పరిసర ప్రాంతాలు 20 గ్రామాల్లో ఈ సంచల నం పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఎస్ డి విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.హెచ్ హిమబిందు, విద్యార్థినులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో జగన్ ఫెయిల్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర- తణుకు: "జగన్ హామీల అమలులో 85శాతం ఫెయిల్" పుస్తకాన్ని తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నాయకత్వంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్, పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ శనివారం తణుకు పట్టణ టీడీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొమ్మేటి వెంకట సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించే విధంగా చేస్తున్నారన్నారు. ఇంటి పన్నులు, చెత్త పై పన్నులు వేసి ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇసుక అందుబాటులో ఉండేదని, జగన్ రెడ్డి వచ్చాక ఇసుక బంగారం లాగా చేశారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, తణుకు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్,తణుకు పట్టణ కార్యదర్శి ఓమ్మి రాంబాబు, తాతపూడి మారుతీ రావు, సప్ప వీర్రాజు,మల్లిన రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత వ్యాఖ్యలు మానండి

విశాలాంధ్ర-నరసాపురం: ముఖ్యమంత్రి జగన్ తన వ్యక్తిగత వ్యాఖ్యానాలు మానుకోవాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ హితవు పలికారు. శనివారం జనసేన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సీఎం సభ కోసం భీమవరం లూథరన్ పాఠశాల ప్రాంగణంలో చెట్లు నరికించి ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఎన్ని సీట్లు ఇస్తే మీకు ఎందుకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రాష్ట్రాభివృద్ధి కోసం ఉపన్యసించాలని, అనవసరమైన వ్యాఖ్యా నాలు చేయడం తగదన్నారు. రాబోయే ఎన్నికలలో వైసీపీని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో చాగంటి అంజిబాబు, బోనం నాగేశ్వరరావు, బల్ల శ్రీనివాస్, దివి సత్యన్, మల్లిపూడి దొరబాబు, చాగంటిమురళి ఫాలోవర్స్ పాల్గొన్నారు.

ప్రాకార మండపం పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర -కలిదిండి: శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి ఆలయ ప్రాకార మండపం నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేశారు. శనివారం కలిదిండి శివారు భోగేశ్వర లంకలో కొలువై ఉన్న భోగేశ్వర స్వామి ఆలయం నందు ప్రాకార మండప నిర్మాణ కమిటీ, ఆర్థిక ప్రోత్సాహ కమిటీ ఆలయ ధర్మకర్త మండలి సభ్యులతో సమా వేశం నిర్వహించారు. ముందుగా స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. నాయకులతో కలసి ప్రాకార మండపం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శింగనపల్లి. శ్రీనివాసరావు, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, కైకలూరు సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు వడుపు. రామారావు, కలిదిండి, గోపాలపురం సర్పంచ్‌లు మసిముక్కుల మారుతీ ప్రసన్న, అనపర్తి. వడ్డికాసులు, పడవల శ్రీను, చిట్టూరి బుజ్జి, మసీముక్కుల వెంకటేశ్వరరావు, రేవు నరసింహారావు, దుగ్గిరాల రంగారావు, చిట్టూరి బాలకృష్ణ, మారుబోయిన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర-మండవల్లి: ప్రతి ఇంటికి ఉచితంగా త్రాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన" జల్ జీవన్ మిషన్" పనులు మండవల్లి గ్రామ పంచాయతీలో వెంటనే ప్రారంభించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్ ఎస్ భాస్కరరావు, టి. అప్పారావు డిమాండ్ చేశారు. నెల రోజుల క్రితం స్పందనలో వినతి పత్రం అందించగా 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని, కాంట్రాక్టర్ మెటీరియల్ (పైపులు) కూడా సిద్ధం చేశారని మండవల్లి ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ స్పందన అర్జీకి సమాధానమిచ్చి, ఎండార్స్మెంట్ తీసుకుని,15 రోజులు అయినప్పటికీ పనులు ప్రారంభించకపోవడం,పలు మార్లు ఫోన్ చేసిన సమాధానం ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని స్పందనలో వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని, కలెక్టర్, ఉన్న తాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ మండల స్థాయిలు అధి కారులు పట్టించుకోనక పోవడంపై ఆయన ప్రశ్నించారు.స్పందనలో అర్జీ ఇచ్చిన వెంటనే, అధికారులు అర్జీ దారిని వద్ద నుండి స్పందన సమాధాన (పరిష్కార) పత్రముపై సంతకాలు,(ఫోటో) తీసుకుని ముగిస్తున్నారని దీనివలన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేజర్ పంచాయతీగా ఉన్న మండవల్లి గ్రామం పంచాయతీలో పనులు ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు.

వార్డులలో సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: పట్టణంలో అన్ని వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా కృషిచేస్తున్నామని చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పలువురు కౌన్సిలర్‌లు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఎల్.వెంకటేశ్వరరావు, కంచర్ల గీతాకుమారి తదితరులు మాట్లాడుతూ సాలిపేట రోడ్డు ప్రారంభించి వదిలివేశారని, అలాగే 23, 24 వార్డులకు సంబంధించి డ్రైనేజీల నిర్మాణం సగంలో నిలిపివేశారని, వెంటనే పూర్తి చేయాలని కోరారు. వైస్ ఛైర్మన్ ముప్పిడి అంజి, ఎల్.వెంకటేశ్వర రావు, నేట్రు సుబ్బలక్ష్మి, ఏవీ రమణమూర్తి తదితరులు మాట్లాడుతూ కాలేజ్ వద్ద రెండు రోడ్ల నిర్మాణం పూర్తయ్యాయని, మిగిలిన రోడ్లు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లను అడుగుతుంటే తమకు బిల్లులు అవ్వడం లేదని పేర్కొంటున్నారని, దీని వల్ల మిగిలిన పనులు నిలిచిపోతున్నాయన్నారు. దీంతో కమీషనర్ పి.భవానీప్రసాద్ మాట్లాడుతూ కాంట్రాక్టర్‌లకు బిల్లులు పెండింగ్ లేకుండా చేస్తామని అయితే బిల్లులు వంక పెట్టుకుని కాంట్రాక్టర్‌లు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. బిల్లులు చేస్తేనే లేదంటే చేయమని చెబుతున్నారన్నారు. పట్టణంలో పారిశుధ్యం సక్రమంగా లేదని వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో పర్యటన చేయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ భవానీప్రసాద్, ఆయా శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పిఎంఇజిపి లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయండి

విశాలాంధ్ర-ఏలూరు: పిఎంఇజిపి లబ్ధిదారుల దరఖాస్తులను తిరస్కరించకుండా రుణాలు మంజూరు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో బ్యాంకర్లు సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ బ్యాంకర్లకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ హాలులో శనివారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికా భివృద్ధికి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, అందుకు తగిన విధంగా అధికారులు, బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఇజిపి లబ్ధిదారులకు సంబంధించిన 438 దరఖాస్తులను రుణాలు అందించేందుకు బ్యాంకర్లకు పంపించగా, వాటిలో 171 దరఖాస్తులను వివిధ కారణాలతో బ్యాంకర్లు తిరస్కరించడం, మరో 177 దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై కలెక్టర్ స్పందిస్తూ దరఖాస్తులో ఏమైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకునేలా దరఖాస్తుదారులు తెలియజేయా లన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సింగే విండో పథకం ద్వారా 271 దర ఖాస్తులు అందగా , వాటిలో 255 దరఖాస్తులు వివిధ శాఖల ద్వారా ఆమోదించడం జరిగిందన్నారు. మిగిలిన దరఖాస్తులను కూడా నిర్దేశించిన సమయంలోగా ఆమోదించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు, ఎపిఐఐసి జెడ్ఎం బాబ్జి, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ సాల్మన్ రాజు, డిపిఓ టి. విశ్వనాథ్ శ్రీనివాస్, ఎల్ డిఎం నీలాద్రి, ఉప రవాణా కమిషర్ శాంతి కుమారి, కాలుష్యనియంత్రణ మండలి అధికారి రమేష్ కుమార్, ఏలూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ బాపిరాజు, డిటిసిపి అధికారి చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ ఏడీ సుమధురవాణి, తదితరులు పాల్గొన్నారు.

బాధితుని అన్ని విధాలా ఆదుకుంటా

రాష్ట్ర షెడ్యూలు కులాల కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

విశాలాంధ్ర-ఏలూరు: పెదవేగి మండలం వేగివాడలో దళిత తెలుగు ఉపాధ్యాయుడు కొత్తపల్లి రత్తయ్య ఇటీవల ఆత్మహత్యా ఘటనకు దారితీసిన ఘటనపై విచారణ చేపట్టడానికి శనివారం వేగివాడ సెయింట్ జోసఫ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలను సందర్శించి సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, పాఠశాల యాజమాన్యం, బాధితుడు రత్తయ్యతో కలిసి రాష్ట్ర షెడ్యూలు కులాల కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ విచారణ చేపట్టారు. ఈ విచారణలో బాధితుడైన కొత్తపల్లి రత్తయ్య వేగివాడ సెయింట్ జోసఫ్ ఇంగ్లీషుమీడియం పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. డిశంబరు 10వ తేదీ 2023 న ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిపై కమిషన్ విచారణ చేపట్టిన అనంతరం బాధితుడైన రత్తయ్యకు అన్నివిధాలా ఆదుకునేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర షెడ్యూలు కులాల కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ స్కూలు యాజమాన్యాన్ని ఆదేశించారు. బాధితుడైన రత్తయ్యకు ప్రయోజనం చేకూర్చే ప్రక్రియలో జిల్లా విద్యాశాఖ అధికారి, డిఎస్పీ పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమానికి ముందు ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు ఏలూరు ఇన్ చార్జి ఆర్డిఓ గీతాంజలి, డిఇఓ శ్యామ్ సుందర్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, ఎస్సీ కార్పోరేషన్ ఇడి కుముదినీసింగ్, దళిత సంఘాల నాయకులు చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ విచారణలో ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఏలూరు ఇన్ చార్జి ఆర్డిఓ గీతాంజలి, డిఇఓ శ్యామ్ సుందర్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, ఎస్సీకార్పోరేషన్ ఇడి కుముదినీసింగ్, స్కూల్ ప్రిన్సిపాల్ సిరిపుష్పం, సిఐ పి. రాజేష్, ఎంఇఓ సిహెచ్ బుద్ధవిశ్, తహశీల్దారు నాగరాజు, పిటిఎల్ యు స్టేట్ ప్రెసిడెంట్ అంబేద్కర్, వైస్ చైర్మన్ బి. శ్యామ్, బాధితుని కుటుంబ సభ్యులు, దళిత నాయకులు, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో మంత్రి కారుమూరి పర్యటన

విశాలాంధ్ర - పాలకొల్లు: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి, కారుమూరి వెంకట నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ముందుగా పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పుట్టినరోజు వేడుకలలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు 25వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీ, బ్రాడీపేట, బెత్లెహేంపేట ప్రాంతాల్లో నిర్మించిన త్రాగునీటి వాటర్ ట్యాంకులను మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుడాల గోపి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం అనంద ప్రకాష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

విశాలాంధ్ర-వీరవాసరం: జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల చెవిలో పువ్వులు పెట్టడం మానుకోవాలని పలువురు అంగన్వాడీలు తెలిపారు. స్థానిక తూర్పుచెర్వు సెంటర్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక నిరాహారదీక్ష శనివారానికి 19వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై బైఠాయించి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం బెదిరింపు వైఖరి వీడి సమస్య పరిష్కారం దిశగా దృష్టి సారించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు అంగన్వాడీల దీక్షలకు పలువురు నేతలు సంఘీభావం తెలిపారు.

అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం : అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతూ 19వ రోజు శని వారం అంగన్వాడీ కార్య కర్తలు సచివాలయం1లో వీఆర్వో గోపికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జోక్యం చేసుకుని తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఫణివర్ధిని, ఎన్. మార్తమ్మ, ఎం. సత్యవతి, బాబి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత వ్యాఖ్యలు మానండి

విశాలాంధ్ర-నరసాపురం: ముఖ్యమంత్రి జగన్ తన వ్యక్తిగత వ్యాఖ్యానాలు మానుకోవాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ హితవు పలికారు. శనివారం జనసేన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లా డుతూ సీఎం సభ కోసం భీమవరం లుథరన్ పాఠశాల ప్రాంగణంలో చెట్లు నరికించి ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఎన్ని సీట్లు ఇస్తే మీకు ఎందుకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రాష్ట్రాభివృద్ధి కోసం ఉపన్యసించాలని, అనవసరమైన వ్యాఖ్యా నాలు చేయడం తగదన్నారు. రాబోయే ఎన్నికలలో వైసీపీని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. విముక్త ఆంధ్ర ప్రదేశ్ కోసం టీడీపీతో జనసేన కలిసి పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో చాగంటి అంజిబాబు, బోనం నాగేశ్వరరావు, బల్ల శ్రీనివాస్, దివిసత్యన్, మల్లిపూడి దొరబాబు, చాగంటిమురళి ఫాలోవర్లు పాల్గొన్నారు.

జనసంద్రమైన వాడపల్లి దివ్యక్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య ఊహించని రీతిలో పెరుగుతోంది. ప్రతి శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరావడం తెలిసిన విషయమే. అయితే ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం. ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి విశ్వవ్యాప్తం కావడంతో ఇటీవలి కాలంలో శనివారం వస్తున్న భక్తుల సంఖ్య భారీ స్థాయిలో ఉంటోంది. తెల్లవారు జామున అర్చకులు స్వామి వారికి తొలి హారతి సమర్పించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తులు వేకువజాము నుంచే నాలుగు మాడ వీధుల్లో ప్రదిక్షణలు ప్రారంభించారు. భక్తులు ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకున్నారు. శనివారం రోజున ప్రత్యేక దర్శనం ద్వారా ఆదాయం రు.17,07,062, అన్నప్రసాద విరాళం ఆదాయం రు.1,57,685, సేవలు వల్ల ఆదాయం రు.16,450 లడ్డూ విక్రయిం రు.5,15,250, విరాళములు ద్వారా ఆదాయం రు.3,027, ఆన్లైన్ ద్వారా ఆదాయం రు.1,16,766, వెరసి రు.25,16,239లు ఆదాయం వచ్చినది అని ఆలయ ఈఓ సత్యనారాయణరాజు తెలిపారు.

కొత్తపల్లి ఆదర్శ విద్యాసంస్థల ప్రాంగణంలో విజ్ఞాన ప్రదర్శన

విశాలాంధ్ర-గోకవరం: ఆదర్శ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులచే తయారు చేయబడిన విద్య వైజ్ఞానిక ప్రదర్శనను కాకినాడ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ౫ఆ. రవికుమార్ చే ప్రారంభించారు. ఆదర్శ ఉపాధ్యా య బృందం, విద్యార్థిని విద్యార్థులు సుమారు 106 రకాల మోడల్స్ తయారు చేయడం జరిగిందని, ఈ విజ్ఞాన ప్రదర్శనలు చూడడానికి కొత్తపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు సుమారు 1200 మంది రావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలియజేశారు. ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆహ్వానం పలుకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్ విచ్చేసినట్లు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు తెలియజేశారు. కళాశాల చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ మీ యొక్క లక్ష్యం ఎంత దృఢంగా ఉంటే మీరు అంతా ఎదుగుతారని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ సుధాకర్ మాట్లాడుతూ నేను రిజిస్టర్ గా ఉద్యోగం చేయడం పెద్ద విశేషం కాదని ఇటువంటి మారుమూల గ్రామంలో కళాశాల స్థాపించి ఇంతమంది విద్యార్థులకు అత్యుత్తమమైన ఫార్మసీ విద్యను అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ హారిక, ఐతీ ప్రవల్లిక, కోఆర్డినేటర్ శ్రీని వాస్ వైస్ ప్రిన్సిపాల్ సుజిని, కామేష్ ,గణేష్, పద్మ, సంకీర్తన, ఆశిక ,మాధురి ,దీపిక, దీప్తి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులచే నృత్య ప్రదర్శన జరిగిందని తెలియజేశారు.

లారీ బోల్తా- డ్రైవర్,క్లీనర్‌కు గాయాలు

విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరం మండలంలోని జాతీయ రహదారిపై జీఎస్ఎల్ ఆసుపత్రి వద్ద శనివారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్రల లోడు లారీ బోల్తా కొట్టడంతో భారీగా వాహనాలు నిలిచిపో యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నర్సీపట్నం నుండి రాజమహేంద్ర వరం వైపు కర్రల లోడుతో వెళ్తున్న ఏపీ05 టీసి 9899 నంబర్ గల లారీ అదే వైపుగా ముందు వెళ్తున్న మరో తిప్పర్ లారీని ఓవర్ టెక్ చేసే క్రమంలో పొగమంచు ఉండ ంతో అదుపుతప్పి కంటైనర్ ఢీకొట్టినట్లు తెలుస్తుంది.దీంతో లారీ అదుపు తప్పి బోల్తా కొట్టడంతో లారీలోని కర్రలు రోడ్డు పై అడ్డంగా పడిపోయాయి.దీంతో రహదారి మొత్తం వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న రాజానగరం ఎస్ఐ సురేష్,సిబ్బంది కలిసి వాహనాలు దారి మళ్ళించడం పాటు ట్రాఫిక్ ని క్రమ బద్ధీక రించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్,క్లీనర్ లకు సల్పగాయాలు కావడంతో అంత ఊపిరి పీల్చుకున్నారు.

జగ్గంపేటలో 'భవిష్యత్తు గ్యారెంటీ'

విశాలాంధ్ర - జగ్గంపేట : టిడిపి నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్య క్రమాన్ని శనివారం జగ్గంపేట పట్టణంలో నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు టిడిపి నాయకులతో కలిసి చంద్రబాబు పవన్ కళ్యాణ్ సంతకాలు చేసిన ప్రమాణ పత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ టెలిగ్రామ్ బాట్‌లో అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతో పాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి చంద్రబాబు ప్రకటించిన తొలి అజెండా భవిష్యత్తు గ్యారెంటీ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు, నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు. కొండ్రోతు రమణ, తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక చైతన్య స్కూల్ నందు ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా విద్యార్థుల కు విజిఆర్ డయాబెటిస్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ చారిటబుల్ ట్రస్ట్, విజయవాడ వారి ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ మధుమేహ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ ఎఎ ఖాన్, దంతవైద్య నిపుణులు డాక్టర్ అఫ్జల్ ఖాన్ పాల్గొని మాట్లాడుతూ మధుమేహ వ్యాధిని ఎలా అదుపులో పెట్టుకోవాలి, ఏ విధమైన ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి అనే విషయాలపై, అలాగే మధుమేహ వ్యాధిగ్రస్తులు దంత పరిరక్షణకు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్, డీఎస్ కృష్ణ ఉపాధ్యాయులు వెంకటరమణ, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రాగోలపల్లి టు రాజధాని పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - తాళ్ళపూడి : మాజీ శాసన సభ్యులు జొన్నకూటి బాబాజీ రావు జీవన ప్రస్థానాన్ని మండలం లోని పైడి మెట్ట గ్రామా నికి చెందిన రచయిత డా జె ప్రమోద్ కుమార్ రచించిన పుస్తకాన్ని బాబాజీ రావు 75 వ పుట్టిన రోజు సందర్భంగా ఆవిష్కరణ చేశారు. కొవ్వూరు లోని యువరాజ్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి డా. తానేటి వనిత పుస్తకాన్ని ఆవిష్కరించా రు. కార్యక్రమంలో రచయిత ప్రమోద్ మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని ఆచరణలో చూపిన వ్యక్తి బాబాజీ రావు అని తెలిపారు. దైవ సేవకులు, డా. జె సునీత, కె.ఎస్.డి ఆశీర్వాదం, డా. జె .వి .ఎం కుమార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీల్లో బయటపడ్డ అవకతవకలు

విశాలాంధ్ర- పెరవలి: పెరవలి మండలంలో 2022 నుండి 2023 మార్చి వరకు ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనుల పై జరిగిన తనిఖీల్లో 383296 రూపాయలు అవకతవకలు జరిగినట్లు శుక్రవారం జరిగిన ప్రజావేదికలో ఉన్నతధికారులు గుర్తించి 169000 రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు.

సాదాసీదాగా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో జరిగింది. ఎజెండాలను పలు అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ కౌన్సిలర్ ఆవల లక్ష్మీనారాయణ, నేతల హరిబాబు, పితాని కృష్ణ, రెడ్డి సునీత, జట్ల మోహన్, కరణం రాజ్ కుమార్, స్వయంబరపు వీరభద్రరావు, తదితరు కౌన్సిలర్లు మాట్లాడగా అధికారులు పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

సుభద్రపాలెంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - నల్లజర్ల : లోక మానవాళి రక్షణార్థమై పుణ్య మానవునిగా భువికే తెంచిన ఏసుక్రీస్తు జననం కొనియాడ దిగినదని క్రిస్టియన్ మైనారిటీ డెవలప్మెంట్ కౌన్సిల్ (సీఎండీసీ) ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ రెవరెండ్. పండు ప్రేమ్ మార్ అన్నారు. మండలంలోని సుభద్ర పాలెం గ్రామంలో శాలెం ప్రార్ధన సహవాసం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం రాత్రి బ్రదర్ కె మాణిక్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దాతలు కే.జే ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కె. రాబిన్ పాల్, సిస్టర్ మనెల్లి దుర్గా, బేబీ రాణి, పండు ప్రేమ్ కుమార్, గుణ శామ్యూల్, బ్రదర్ మాణిక్యం దంపతులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన రగ్గులు చీరలు 85 మంది వృద్ధులు, వితంతువులకు దాతలు అందించారు. అనంతరం సండే స్కూల్ పిల్లలు అభినయ గీతాలు, క్రీస్తు పుట్టుక నాటిక ప్రదర్శించారు. పెనుమాక రాజు దంపతులు ఏర్పాటుచేసిన స్టీల్ బాక్సులను సండే స్కూల్ పిల్లలకు బహుమతులు గా అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పలివెల జెకర్యా, గ్రామ పెద్దలు పాతకోకల పద్దయ్య, సంఘ పెద్దలు పెనుమాక వెంకట్రావు, వేల్పూరు శేఖర్, బాదంపూడి వెంకటేశ్వరరావు, జీవన్, 108 రాజేష్ పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని సాగనంపుతాం: బూరుగుపల్లి

విశాలాంధ్ర - నిడదవోలు : అమలు సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కి అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని సాగనంపు తామని నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు అన్నారు.స్థానిక 17వ వార్డ్ సుబ్బరాజు పేట లో భవిష్యత్తు కి గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఇంటి ఇంటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ జగన్ మోసాన్ని ప్రజలు తెలుసుకున్నారని రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలే సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజా సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రతి ఒక్కరు టిడిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, పట్టణ టీడీపీ సెక్రెటరీ తిరుపతి సత్యనారయణ, బైపే రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు , పెండ్యాల రామకృష్ణ , పట్టణ తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ తీర్థానికి సర్వం సిద్ధం

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని సూర్యారావు పేట,చక్రద్వారబంధం గ్రామాలకు చెందిన శ్రీ కనక దుర్గమ్మ వారి తీర్థానికి సర్వం సిద్ధమైందనీ ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు. స్థానిక కనక దుర్గమ్మ ఆలయంలో నేడు జరగనున్న 43వ జాతర మహోత్సవానికి సంబంధించి పోస్టర్లను నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బొడ్డు వెంకట రమణ చౌదరి శనివారం ఆవిష్కరించారు.జాతరలోని ఉత్సవాలకు సంబంధించి నిర్వహించిన ఆలయ పాట రు: 6లక్షల 30వేలకి చక్రద్వారబంధం గ్రామానికి చెందిన సభ్యులు పడుకున్నారు.దీంతో పలు సంకృతీక కార్యక్రమాలు, అర్కెస్ట్రా, బాణ సంచా కాల్పులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సాడసాని త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఘనంగా లక్షపత్రి పూజ

విశాలాంధ్ర-వీరవాసరం: మండలంలోని రాయకుదురులో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీకృష్ణదేవరాయ తెలగా కాపు బలిజ సంఘం వారి ఆధ్వర్యంలో వార్షిక లక్ష తులసి పత్రి పూజ శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారు జామునుండి దేవేరులను విశేష పుష్పాలతో అలంకరించి మూలమూర్తులకు విశేషంగా అభిషేకాలు, అనంతరం లక్ష తులసి పూజ ఆలయ అర్చకులు నారాయణ శ్రీనివాస దీక్షితులు పర్యవేక్షణలో 15 మంది వేద పండితులచే పూజా కార్యక్రమలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన శాంతి కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ తెలగా కాపు సంఘం సభ్యులు కాయల నానిబాబు, కొప్పినీడి గోపాలకృష్ణ, పోలిశెట్టి ప్రసాద్, అడ్డాల బాబి, దేవిరెడ్డి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శివ నారాయణ, ముచ్చర్ల సాయి, కొప్పుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వార్షిక మహోత్సవాలు

విశాలాంధ్ర-వీరవాసరం: మండలంలోని నందమూరు గరువు శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయ 58వ వార్షిక మహోత్సవా లు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం సాయంత్రం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించు కున్నారు. సాయంత్రం 6గంటలకు గ్రామానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీహరి భక్తాంజనేయ కోలాట భజనమండలి కోలాట ప్రదర్శన, రాత్రి 8గంటలకు భీమవరం సరిగమ ఆర్కెస్ట్రా ఈవెంట్స్ వారి సినీ మ్యూజికల్ నైట్ ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులకు ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఎన్నికల సన్నద్ధతలో అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర భీమవరం:ఎన్నికల సన్నద్ధత, నిర్వహణలో ప్రతి దశలోను అప్రమత్తత అవసరమని, పారదర్శకత, జవాబుదారీతనం ముఖ్యమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఈ.ఆర్.ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల సవరణ ప్రక్రియ లో భాగంగా క్లెయిమ్స్ అండ్ అభ్యంతరాలను పరిష్కరించడానికి ఎన్నికల కమిషన్ గడువు పెంచడం జరిగిందని వెల్లడించారు. డిసెంబర్ 26 వరకు ఉన్న గడువును జనవరి 12 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఫైనల్ పబ్లికేషన్ తేదీని కూడా పొడిగించారని, జనవరి 5 కు బదులుగా జనవరి 22న ఓటర్ల తుది జాబితా ప్రచురణ ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 9 తరువాత అందిన ప్రతి క్లైమును నిర్ణీత గడువులో పరిష్కరించాలన్నారు. గడువు పెంచినందున బి.ఎల్.ఓలు మరోసారి చేర్పులను, తొలగింపులను తనిఖీ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ ల ప్రాంతాలనుబట్టి, కారణాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, పోలింగ్ శాతం తక్కు వగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసి పేషన్ (స్వీప్) కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈవీఎంలతో పాటు ఎన్ని కల నిర్వహణకు అవసరమయ్యే ప్రతి మెటీరియల్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు.